# పురపాలక సంఘు కార్యాలయము, మెదక్

కమీషనరు పురపాలక సంఘము మెదక్ గారి ప్రొసిడింగులు

ఉపస్థితి :శ్రీ. ఎం. వెంకటేషం, BA. , కమీషనర్

సి1/ 21/ 402 /2015 తేది: 8-6-2015

విషయము: పురపాలక సంఘము మెదక్ - కట్టడముల ~~మునిసిపల్~~ ప్లాట్ నెం. 2, LP No-116/90, సర్వే నెం: 678, 679 & 680 G+2 గృహము నిర్మాణము చేయుట కొరకు అనుమతి మంజూరు గురించి.

నిర్దేశ్యము:- శ్రీ / శ్రీమతి మ్యాడం లలిత తండ్రి / భర్త ఎం. సూర్యనారాయణ గారి దరఖాస్తు తేది 8-6-2015

**ఆదేశం**

శ్రీ / శ్రీమతి మ్యాడం లలిత తండ్రి / భర్త ఎం. సూర్యనారాయణ నివాసము మెదక్ గారి మునిసిపాల్ నెం ప్లాట్ నెం. 2 ప్రాంతము వాసవి కాలనీ దగ్గర, మెదక్ లో ఇందు వెంట జతపరిచిన ప్లాను ప్రకారము G+2 గృహము నిర్మాణము చేసుకొనుటకు ఈ క్రింది నిబంధనల పై అనుమతి ఇవ్వబడినది.

*** నిబంధనలు ***

1. నిర్మాణము అనుమతించిన ప్లాను ప్రకారము ఉండవలెను.
2. అనుమతించిన ప్లానును నిర్మాణ స్థలములో ఎల్లప్పుడు ఉంచవలెను మరియు అవసరమున్నచో మున్సిపాలిటి నుండి సందర్శించు ఆఫీసరుకు చూపించవలెను
3. అనుమతించిన ప్లానును వ్యతిరేకముగా కట్టడములు నిర్మించరాదు.
4. ప్రహరిగోడ 5 ఆ' 8 అ" మాత్రమే కట్టవలెను ద్వారము తలుపులు బయటికి తెరువరాదు రోడ్లు కలియుచోట మూలలో కట్టడము నిర్మించరాదు..
5. రోడ్డు మార్జినులపై ఆక్రమణ చేయరాదు ఇంటి లోపలికి ప్రవేశించడానికి గాను మెట్లు వారి స్వంత స్థలములో మాత్రమే కట్టుకొనవలెను మరియు రొడ్డు మార్జినులపై ప్రొజెక్షన్లు కట్టరాదు.
6. ప్రభుత్వము మరియు మున్సిపాలిటీ యొక్క భూమిపై ఆక్రమణలు జరుపరాదు.
7. సెప్టిక్ ట్యాంకుతో లెట్రిన్ మాత్రమే నిర్మించవలెను.
8. బావి చుట్టు 3 అడుగులు మించిన అడ్డుగోడ కట్టవలెను మరియు బావి చుట్టు ప్లాటుఫారము కట్టవలెను.
9. మురికి నీరు పోవుటకు సరియైన కాలువను నిర్మించవలెను మరియు మురికి నీరు కాంపౌండులో నిలువకుండా చూడవలెను.
10. ఈ లైసెన్సు యొక్క గడువు జారీ చేసిన దినము నుండి 36 నెలలు వుండును, పనిని అనుమతించిన గడువులో పూర్తి చేయవలెను గడువు లోపల పని పూర్తి లేనిచో పనిని ఆపుదల చేసి కొత్త అనుమతి పొందవలెను.
11. సానిటరి సర్టిఫికెట్ పొందక ముందు గృహ ప్రవేశము చేయరాదు.
12. గృహ నిర్మాణము జరిగినపుడు ఎలక్ట్రిసిటి డిపార్ట్ మెంట్ వారి నియమాలను పాటించవలెను.
13. గృహ నిర్మాణము పూర్తి అయిన వెంటనే లేక గృహ ప్రవేశము ఏది ముందు జరిగినదో దానిని కమీషనరు గారికి తెలియపరచవలెను.
14. అనుమతించిన ప్లానుకు వ్యతిరేకముగా కట్టబడిన నిర్మాణమును మరియు అనుమతించని నిర్మాణములు మరియు అభ్యంతరములు గల వాటిని కూల ద్రోయబడును.
15. నిర్మాణము ప్లాను ప్రకారము మాత్రం 5 అడుగుల వెనకకు జరిపి కట్టవలెను.
16. సరిచేసిన ప్లానుప్రకారము నిర్మాణము చేయవలెను / వంట గది పొగ గొట్టము లేక కిటికి అమర్చవలెను.
17. ఈ అనుమతికి స్వంతదారుని హక్కునకు సంబంధము లేదు.
18. నిర్మాణము పూర్తి అయ్యే లోపు ఇంకుడు గుంత నిర్మించవలెను.
19. ఏ ఒక్క నియమము పాటించకున్నచో అనుమతి రద్దు చేయబడును.

శ్రీ / శ్రీమతి మ్యాడం లలిత

నివాసము C/o ఎం. సూర్యనారాయణ

(signature) 10/6/15

కమీషనరు,

పురపాలక సంఘము మెదక్.

ప్రతి మున్సిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ గారికి

Scanned by CamScanner